

# కనబడుటలేదు

కొత్తపల్లి బంగార రాజు

నటాలి
ప్రచురణలు



'నాటక అభిజ్ఞ',
'నాటక కళారత్న',
'నాటక విద్యాసాగరుడు'
'నాటకరంగ కంప్యూటర్'
'ప్రయోగాత్మక నాటక చక్రవర్తి'

'కళా సేవామణి',
'ప్రపూర్ణ కళానిధి',
'లలితకళా వాచస్పతి'

# Er. కొత్తపల్లి బంగార రాజు (రారాజు)

**DTAA, DTAD, NSD (ITW), Ct.L.P.(O), Drg. Gr. 1 , B.E. (Mech.),**
**Ct. Homeopathy, M.B.A., PGDAS, Jr.DIF, AMIE.**
**Ct. Introduction to Acting (U.S.A.)**

<u>బిరుదు ప్రదాతలు</u>-

శ్రీకళా కౌముది(గాజువాక), క్రియేటివ్ కామెడీ క్లబ్(విశాఖ), సంగీత మాధురి(గాజువాక), అభిమాన సంఘాలు-నటాలి (బి.హెచ్.పి.వి.),శ్రీనవ్యకళా సమితి (హరిపాలెం,అనకాపల్లి.), అక్షర ఆర్ట్స్(ఏలూరు),శ్రీపైండిమాంబ విజయకళానికేతన్(విజయనగరం),కళారంజని ఆర్ట్స్& శ్రీ ఋషి సేవా సంస్థ (పెదగంట్యాడ)...

<u>పురస్కారములు</u>-

విశాఖ కల్చరల్ అకాడమీ, విశాఖఫైన్ ఆర్ట్స్&కల్చరల్ అకాడమీ, TRR ఛారిటబుల్ట్రస్ట్, కూరెళ్ల గ్రూప్ట్రస్ట్స్, శ్రీప్రభాసాంబ సాహితీపీఠం, A.P. Govt. (10 వేలు నగదు), కళావేదిక, గరిమ సాంస్కృతిక వేదిక(విశాఖ), రుద్రరాజు ఫౌండేషన్(గణపవరం), వేదుల హరి(బొబ్బిలి), ఆంధ్ర సారస్వత సమితి(మచిలీపట్నం)...

<u>సత్కారములు</u>-

<u>విశాఖ</u>: కొ.స.నా.కల్చరల్ అకాడమీ; పి.ఎ.సి.టి.;ఏ.యూ.థియేటర్ ఆర్ట్స్;విశాఖ సాహితి, AVK జూ॥కాలేజి&రంగస్థల కళాకారుల సమాఖ్య(గాజువాక);CWC స్టీల్ప్లాంట్(ఉక్కునగరం).

<u>పెదగంట్యాడ</u>: సాహిత్య సుధ ; A.P.Z.G.S.

<u>పాలకోడేరు</u>: Z.P.H. స్కూలు; జూ॥ కాలేజి; శ్రీగోస్తనీనది తీర్థోత్సవ కమిటి;

<u>భీమవరం</u>: DNR కాలేజి; గురజాడ కళానికేతన్.

ఏ.పి.ప్రేక్షకసటీ,నటసమాఖ్య&క్షత్రియసేవాసంఘం(విజయవాడ),సాహితీమిత్రులు(బందరు), ప్రగతికళామండలి(సత్తెనపల్లి),తెలుగుసాహితీసమాఖ్య(తాడేపల్లిగూడెం),వల్లవిఆర్ట్స్(ప్రొద్దుటూరు), జాహ్నవి(అనపర్తి),అ.వో.పా.(ఖమ్మం),రమ్యసాహితీసమితి(పెనుగొండ),శ్రీకళాసమితి(బొబ్బిలి), శ్రీకృష్ణదేవరాయలు సాహిత్య, సాంస్కృతిక సేవాసమితి(ఒంగోలు),పొన్నూరు నాటకకళాపరిషత్, గుంటూరుజిల్లా రచయితల సంఘం(చిలకలూరిపేట), అరవింద హైస్కూల్(కుంచనపల్లి), చైతన్య భారతి(గజపతినగరం),ఇండియన్ హైకూక్లబ్(అనకాపల్లి),అభినయ థియేటర్ట్రస్ట్ (హైదరాబాదు).

<u>కవిసత్కారాలు</u>- కృష్ణాజిల్లా రచయితలసంఘం(విజయవాడ);అమర్ఆర్ట్ ఎకాడమీ(భీమవరం), విశాఖ సాహితి; సృజన..విశాఖ .....



ప్రయోగాత్మక నాటిక

# కనబడుటలేదు

(అక్షరజ్యోతి-బాలకార్మిక నాటిక)



"ప్రయోగాత్మక నాటక చక్రవర్తి"



## Er. కొత్తపల్లి బంగార రాజు

( రారాజు )



## నటాలి

(Experimental Theatre Centre)

ప్రచురణలు

# " కనబడుటలేదు"

(అక్షరజ్యోతి-బాలకార్మిక నాటిక)

**Er. కొత్తపల్లి బంగార రాజు (రారాజు)**

---

ప్రథమ తయారు - **డి. 01 ఫిబ్రవరి 2006**

- ప్రయోగాత్మక నాటకరంగ దినోత్సవము

- **కొత్తపల్లి బంగార రాజు** 59వ పుట్టినరోజు

వెల - **20** రూ.లు

హక్కులు - సర్వ హక్కులు రచయితవి.

ప్రతులకు - రచయిత / కన్వీనర్ / డైరెక్టర్ ( 'నటాలి' & పోస్టల్ ట్యూషన్)

**MIG - II A 287 (VUDA Colony), Vinayak Nagar ,**
**PEDA GANTYADA (PO), Visakhapatnam-530 044**
**RES. PH. (0891) 2516758.**

చేత - **నటాలి (Experimental Theatre Centre)**

**నటాలి**

**(Experimental Theatre Centre)**

ప్రచురణలు

## పత్రికా ప్రశంసలు

' కనబడుటలేదు ' అనే అక్షరజ్యోతి నాటికను ప్రదర్శించారు. కూలీ నాలీ చేసి బ్రతికే కొందరు తల్లి తండ్రులు తమ పిల్లల్ని చదువు మానిపించి బాల కార్మికులుగా చేసి వారి భవిష్యత్తును ఎలా నాశనం చేస్తున్నారో పదునైన సంభాషణలతో తెలిపిన దర్శకుడు, రచయిత కొత్తపల్లి బంగార రాజు ప్రేక్షకుల ప్రశంసలు పొందారు.

**-వార్త ది.15-11-1996**

ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. బి.హెచ్.పి.వి. కి చెందిన కొత్తపల్లి బంగార రాజు రచించిన ' కనబడుటలేదు ' అనే నాటిక ఎంతో ఆకట్టుకుంది.

**- విశాఖ సమాచారం ది. 16-11-1996**

బాలకార్మిక వ్యవస్థ, నిరక్షరాస్యత వల్ల పొంచిఉండే అనర్థాలకు అర్థం పట్టే విధంగా రూపకల్పన చేసిన నాటిక.

**-వార్త ది.18-09-1998**

కూలీ నాలీ చేసుకొని బతుకులు వెళ్లదీసే కొందరు తల్లి తండ్రులు తమ పిల్లలను చదువు మాన్పించి బాల కార్మికులుగా తయారు చేసి వారి భవిష్యత్తును ఎలా నాశనం చేస్తున్నారో అనే విషయాన్ని కళ్లముందుంచిన ' కనబడుటలేదు ' నాటిక ఆద్యంతం అలరించింది. బాలల బృందం చదువుకోవాలంటూ చేసిన జానపద నృత్యప్రదర్శనలు రంజింపజేశాయి. **- ఈనాడు , ది. 07-09-2003**

గాజువాకలోని ప్రియదర్శిని యువజన సేవా సంఘం- ఆధ్వర్యంలో ప్రదర్శించిన' కనబడుటలేదు ' నాటిక ప్రేక్షకులను అలరించింది ..... కథా రచయిత కొత్తపల్లి బంగార రాజు దర్శకత్వ బాధ్యతలు కూడా చేపట్టారు .

**- వార్త , ది. 07-09-2003**

---

**---------------- Er. కొత్తపల్లి బంగార రాజు ( రారాజు ) రచనలు -------------**

**39 టీ.వీ. & స్క్రీన్ యాక్టింగ్ (T.V. & SCREEN ACTING)**

**69 ఫిల్మ్ యాక్టింగ్ (FILM ACTING)**

***40* నటనా శిల్పం (TheTechnique of Acting)**

*** నటనకు నాంది (శ్వాస సాధన, స్వర సాధన, శారీరక సాధన, పాత్ర సృష్టి ... )**

*** *నట శిక్షణాలయం* (ఆంగిక,సాత్వికి,వాచిక,ఆహార్యాభినయాలు,దుస్తులు,సెట్టింగ్,లైటింగ్)**

*** నటనలో ఉత్తమ శిక్షణ (కాబోయే నటీనటుల కోసం...)**

*** ఆధునిక తెలుగు నాటక రంగం- ప్రయోగాలు**

**23 *<u>పాత్ర ధారణ</u>*  * *<u>బెస్ట్ సెట్</u>* (డ్రామా, టీ.వీ., సినిమా)**

*** *<u>సంభాషణలు</u>*  * *<u>నట శిక్షణ</u>* - *<u>సద్యోనటన</u>***

**21 *<u>బాల నట శిక్షణ</u>*  22 *<u>రంగ శిల్పము</u>***

**24 *<u>మన నాటక రంగం</u>* (ఆదర్శమూర్తులు) (ప్రసంగములు)**

**26,27,28 '*<u>మానవుడే నా సందేశం</u>*'ఆకాశవాణి ప్రసంగాలు(సంగ్రహజీవితచరిత్రలు)-3భాగాలు**

**29 నటుడు ("*<u>నటుడి కదలికలు</u>*") (*ఉత్తమ నటుడు కావాలంటే...*)**

**30 నటన ("*<u>నటుడి చర్యలు</u>*") (*ఉత్తమ నటన కోసం...*)**

**31 దర్శకుడు ("*<u>నటుడు-పాత్ర</u>*") (*ఉత్తమ దర్శకుడు కావాలంటే...*)**

**32 దర్శకత్వం ("*<u>నటుడు-స్వరము</u>*") (*ఉత్తమ దర్శకత్వం కోసం...*)**

**33 నాటక ప్రతి (*<u>నాటకం-పాత్రలు</u>*) (*ఉత్తమ నాటక రచన కోసం...*)**

# అంకితం



రంగస్థల నటుడు, దర్శకుడు, ప్రయోక్త, నట శిక్షకుడు,
రంగస్థల కళల ఉపాధ్యాయుడు, సినీ, టీ.వీ. నటుడు,
బి.డి.ఎల్.సర్టిఫికెట్(లండన్)గ్రహీత,
ప్రభుత్వ 'ఆత్మగౌరవ పురస్కార గ్రహీత'
మధు ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాల్-
**శ్రీచాట్ల శ్రీరాములు**
మా గురువుగార్కి కళాభివందనములతో - రచయిత.

---



కళాప్రపూర్ణ
**డా॥ గణపతిరాజు అచ్యుతరామరాజు**,ఎడ్వకేట్, Ex. M.L.C.
రత్నఖచిత స్వర్ణకంకణ గ్రహీత,నటరత్న,నాటకపితామహ,
అభినవ కృష్ణదేవరాయ, రాష్ట్ర వివిధఅకాడమీల,
కేంద్ర సాహిత్యఏకాడమీ పూర్వసభ్యులు,బహుముఖ ప్రజ్ఞాశాలి
నాకు గురుతుల్యులు- నాకు ఆదర్శమూర్తులు -
హృదయపూర్వక నమస్కారములు- - రచయిత

---



కథా రచయిత, ప్రయోగాత్మక నాటక రచయిత, కవి, వక్త, ప్రయోక్త, కార్యకర్త, నాటక ప్రవక్త, రేడియో వక్త, విద్యావేత్త, బహుభాషా వేత్త, యోగాభ్యాసకుడు, ఉపాధ్యాయుడు, ఫోటో గ్రాఫర్, ఈతగాడు, నాటక-చిత్రకళా న్యాయనిర్ణేత, రైతు, చదరంగం ఆటగాడు, ప్రచారకుడు, ప్రయాణీకుడు, రూపశిల్పి, విమర్శకుడు, నటుడు, దర్శకుడు, చిత్రకారుడు, ఇంజినీర్, బహుముఖ ప్రజ్ఞాశాలి, శతాధిక శ్రవ్య ప్రసంగ కర్త , సహస్రాధిక ప్రసంగ కర్త.

## Er. కొత్తపల్లి బంగార రాజు ( రారాజు )

**DTAA, DTAD, NSD (ITW), Ct.L.P.(O), Drg. Gr. 1 , B.E. (Mech.),**
**Ct. Homeopathy, M.B.A., PGDAS, Jr.DIF, AMIE.**
**Ct. Introduction to Acting (U.S.A.)**

---

------------------------------------------------ *మంచి రోజులు* --------------------

30 ఏప్రియల్ - అంతర్జాతీయ బాల కార్మికుల దినోత్సవం

01 జూన్ - అంతర్జాతీయ బాలల దినోత్సవం

14 నవంబర్ - జాతీయ బాలల దినోత్సవం

20 నవంబర్ - బాలల హక్కుల పరిరక్షణ దినోత్సవం

08 సెప్టెంబర్ - ప్రపంచ అక్షరాస్యతా దినోత్సవం

------------------------------------------ *మంచి మాటలు* --------------------------

- నేడు నైతిక విలువలున్న బాలలే- రేపటి ఉత్తమ పౌరులు / - బడి ముద్దు - పని వద్దు
- బాలలు జాతీయ సంపద - వారిని పంపాలి విద్యకు / -చదువు నేర్చుకో-బ్రతుకు మార్చుకో
- జాతి పెన్నిధులు బాలలు- భావి భారత సారథులు / -బాలల కష్టం-దేశానికి నష్టం
- చదువుకున్న బాలలు - దేశ ప్రగతికి సోపానాలు / - పని చేయవలసింది పెద్దలు - పిల్లలు కాదు
- పిల్లలను ప్రేమిద్దాం- పిల్లలను పనిలో పెట్టే పెద్దలను ద్వేషిద్దాం / - పిల్లలు బడికి - పెద్దలు పనికి
- విద్య లేనివాడు - వింత పశువు (విద్యా విహీనః పశుః) /- చదువు రాని మొద్దు - కదలలేని ఎద్దు
- బాల కార్మిక వ్యవస్థ - మానవహక్కుల ఉల్లంఘనే / - బాల కార్మిక వ్యవస్థ - నశించాలి
- బాల కార్మిక వ్యవస్థ రద్దు - భావి భారతికి కమ్మని ముద్దు / - నేటి బాలలే - రేపటి పౌరులు
- పిల్లల వెట్టి చాకిరీ - పెద్దల చాతకాని తనం / -బాల కార్మిక వ్యవస్థలోపెద్దలే సిగ్గుపడాలి
- పగలు బడి పిల్లలదైతే - రాత్రి బడి పెద్దలది కావాలి / - పిల్లలు పనికి కాదు-బడికి పంపాలి
- అక్షర జ్ఞానం లేని పెద్దలు- పిల్లల్నినిరక్షరాస్యులను చేస్తే - అది అజ్ఞానం.
- అక్షర జ్ఞానం ఉన్న పెద్దలు పిల్లల్నినిరక్షరాస్యులను చేస్తే - అది అన్యాయం.
- సభ్య సమాజానికి మాయని మచ్చ - బాల కార్మిక వ్యవస్థ

------------------------ *బాల కార్మికుల నిషేధం పై ఉన్న కొన్ని చట్టాలు* ------------------

-ప్యాక్టరీస్ యాక్ట్ -1948 కనీస వయసు -14 సం.
వర్తింపు పరిధి ( బాల కార్మికుల నిషేధం) (అన్ని కార్మాగారాలు)

- చైల్డ్ (ప్లెడ్జింగ్ ఆఫ్ లేబర్) యాక్ట్ -1933 - 15 సం.
:( పిల్లల శ్రమను తాకట్టు పెట్టే ఒప్పందం నిషేధించబడింది)

- మర్చంట్ షిప్పింగ్ యాక్ట్ - 1958 - 15 సం. : (అన్ని ఓడలు)

- ప్లాంటేషన్ లేబర్ యాక్ట్ - 1951 -14 సం. : (తేయాకు, కాఫీ, రబ్బరు, సింకొనా,
యాలకులు వంటి 5 హెక్టార్ల తోటలు, 15 మంది వ్యక్తులు పని చేసేది)

- మైన్స్ యాక్ట్ -1952 -16/18 స:. ం (భూగర్భ గనులు అన్ని రకాలవి )

- బీడీ, సీగార్ వర్కర్స్ యాక్ట్- 1966 -14 సం.(పరిశ్రమ ఆవరణలో బీడీలు,చుట్టలతయారీ)

- మోటార్ట్రాన్స్‌పోర్టు వర్క్ యాక్ట్ -1961 -15సం. :
(అన్ని రకాల ప్రయాణీకుల, సరకుల రవాణా వాహనాలు)

- ఆంధ్రప్రదేశ్ దుకాణాలు, సంస్థల చట్టం -1988 -14 సం. (అన్ని దుకాణాలు, సంస్థలు)

- బాల కార్మికుల నిషేధం క్రమబద్ధీకరణ చట్టం -1986 -14 సం:
(ప్రమాదకర వృత్తులు, పనులు)

# సమ్మోదము

శ్రీకొత్తపల్లి బంగార్రాజు గారు ఆంధ్రనాటకరంగంలో నిత్య ప్రయోగశీలి. ప్రాచ్య పాశ్చాత్య నాటకరంగ విషయ నిరంతర అధ్యయనశీలి. ప్రయోజనకర బహుగ్రంథకర్త.

కొన్ని దశాబ్దాల క్రిందట ఆయన బి.హెచ్.పి.వి. సంస్థలో ఇంజనీరింగు శాఖలో ప్రవేశించి ఉన్నతోద్యోగాలు నిర్వహించి. స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన నిన్న మొన్నటి వరకుఆయన సాంస్కృతీ వ్యాసంగం. నాటక కళారంగ ప్రయోగాలూ విస్తారంగా పత్రికా ప్రచారం పొందుతూనే ఉన్నాయి.వందలాది నటీనటులు జీవిత చిత్రణలు రచించారు. వారి జయంతులు వర్ధంతులు నిర్వహించారు. నిర్వహిస్తున్నారు.

ఒక విశిష్ట కళా సాంస్కృతీమూర్తి , సాహితీ సింధువూ అయిన కీ.శే. అబ్బూరి రామకృష్ణారావు గారు గతశతాబ్దంలో స్థాపించి పెక్కేండ్లు నిర్వహించిన "నటాలి" సంస్థ అఖండ కీర్తిని అందిపుచ్చుకొని దానిని మాన్యులు డా ॥ అబ్బూరి గోపాల కృష్ణగారి సౌజన్య సహకారాలతో కొనసాగిస్తున్నారు. శ్రీ బంగార్రాజు గారు తాము స్వయంగా " శ్రీ కళా కౌముది " సంస్థను స్థాపించి తన సన్నిహిత మిత్రుల ద్వారా పలు కార్యక్రమాలు చేపట్టి నిర్విరామంగా కొనసాగిస్తున్నారు.

బాలకార్మిక అవస్థలూ, వారి సమస్యలూ దయనీయ స్థితీ కొన్ని దశాబ్దాల క్రిందట సమాజం దృష్టికి వచ్చింది. ప్రభుత్వం బాలల సంక్షేమానికై అనేక చర్యలు చేపట్టి శాసనాలు కూడా చేసింది. అటువంటిదే నిరక్షరాస్యతా సమస్య. అక్షరజ్యోతి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వమూ, కొన్ని స్వచ్ఛంద సంస్థలూ ఆ సమస్యా పరిష్కారానికి కృషి చేస్తున్నాయి. గణనీయమైన సాఫల్యాన్ని కూడా అవి సాధించాయి.అయినా అది చాలదు.

శ్రీకొత్తపల్లి బంగార్రాజు గారు పైరెండు సమస్యల్నీ స్వీకరించి అతి చాతుర్యంతో ఒక చక్కని ప్రయోగాత్మక నాటిక రచించారు. ఆ మూడు/ నాలుగు రంగాల ఏకాంకిక పేరు " కనబడుటలేదు " సులభమైన శైలిలో సరళంగా సముచిత వేగంతో నడిచే నాటిక ఇది. దీనిని పాటలతో ప్రయోగించవచ్చు. కేవలం వచన నాటికగా ప్రయోగించవచ్చు. ఆంధ్ర నాటక రంగంలో తొలినాళ్ళ నాటకాలు గద్యంలో వ్రాయబడేవి. వాటిలో సందర్భాన్నిబట్టి, ప్రదర్శించే సంస్థశక్తినిబట్టి పాడుకొనేందుకు పాటలు కూడా,రాగతాళాల గురించి సూచిస్తూ అనుబంధాలు ఉండేవి. పాఠ్యగ్రంథానికి చివర ఆ పాటలను ముద్రించేవారు అట్టి ప్రయోగాన్నితిరిగి శ్రీకొత్తపల్లి బంగార్రాజు గారు స్వీకరించారు. సంతోషం !

శతాధికగ్రంథాలు నాటకరంగానికి సంబంధించి వ్రాయాలని ఆయనసంకల్పం.అది ఒక యజ్ఞం. ఆయన సంకల్పం సిద్ధిస్తుందని నావిశ్వాసం.భగవదాశీర్వచనం,మీవంటి మిత్రుల ఆదరానురాగాలూ ఉంటే అది సునాయాస సాధ్యం.అట్టి ఆశీస్సులూ ఆదరాభిమానాలూ ఆయనకు కలుగుగాక!

దీ. 24-05-2004 , విశాఖ-20 గణపతిరాజు అచ్యుత రామరాజు

## అక్షర జ్యోతికి నివాళి

**" వందేమాతరం "**

**ఎందరో మహానుభావులు !**

**అందరికీ వందనాలు !!**

నేను కూడా ఒకవిధంగా నిరక్షరాస్యుడనే !-అంటూ నేనురాస్తున్నది మీరు చదువుతుంటే ఆశ్చర్యం కలుగుతోంది కదూ? అందుకే ఒక విధంగా అని రాశాను.

నేను ఎన్నో చదువులు చదివి, పరీక్షలు రాసి పాసయినా అనేక భాషల్లో నిరక్షరాస్యుడనే !

మాతృభాష తెలుగులో నా అక్షరాభ్యాసం జరిగింది. నాకు తెలుగు అంటే మహా ఇష్టం ! తెలుగు 1 & 2 పరీక్షల్లో ప్రథమ , ద్వితీయ స్థానాల్లో ఉండేవాణ్ణి .

ప్రపంచభాష- ఇంగ్లీషు -నిర్బంధంగా నేర్వక తప్పలేదు. డిగ్రీలు చేశాను కాబట్టి . ఆఫీసుల్లో అదే రాజ్యం ఏలింది. ఆచరించక తప్పలేదు.

జాతీయభాష - హిందీ- త్రిభాషాసూత్రం వల్ల నేర్వక తప్పలేదు.

ఈ రోజుల్లో తెలుగు పిల్లలు తెలుగు చదవక్కర్లేకుండా, రాయక్కర్లేకుండా, డిగ్రీలు పొందే అవకాశం ఉంది. ఉద్యోగాలూ చేయవచ్చును. అందుకే తెలుగు పిల్లలకు తెలుగు రాయడం రావటంలేదు. వాళ్లు అంతా మాతృభాష- తెలుగు- లో నిరక్షరాస్యులే !ఇది ఎంత దారుణం ? ఎంత హృదయవిదారకం !ఈ దయనీయస్థితికి అటు తల్లిదండ్రులు ఇటు పాలకులు సిగ్గు పడాలి . అందుకు వారే పూర్తిగా బాధ్యత వహించాలి.

తెలుగు పిల్లలు మాతృభాష- తెలుగు- లో నిరక్షరాస్యులు కాకూడదు. ఇది మన ఆంధ్రుల అందరి ఆశయం కావాలి. నేను తుమకూరు, కర్నాటకలో ఇంజినీరింగ్ చదువుతున్నప్పుడు కన్నడభాషరాక దైనందిన జీవితంలో ఇబ్బందులు పడలేక కొన్ని మాటలు నేర్చుకోక తప్పలేదు. అయినా కన్నడంలో నిరక్షరాస్యుడనే !

నేను బి.హెచ్.పి.వి.లో ఇంజినీర్‌గా ఉద్యోగం చేస్తున్నప్పుడు, ఓ ఫ్రాన్సు కంపెనీ తో ఒప్పందం వల్ల, డ్రాయింగులు ఫ్రెంచ్ భాషలో వచ్చేవి. అవి అర్థంకాక ఇంగ్లీషులో తర్జుమా చేసి పంపించాలని కోరవలసి వచ్చేది. ఆ బాధపడలేక నేను జూ॥ డిప్లమో ఇన్ ఫ్రెంచ్ లాంగ్వేజ్ ఆంధ్రా యూనివర్సిటీలో చేశాను.( మా సంస్థ నాచదువు ఉపయోగించుకొన్నది కాని, ప్రతిఫలం చూపించలేదు కదా, పైగా అన్యాయం చేసింది. అది వేరే కథ)

మన భారతదేశంలో అనేక రాష్ట్రాలున్నాయి, అనేక భాషలున్నాయి. అనేక పర్యాటక కేంద్రాలున్నాయి. వాటిని సందర్శించినప్పుడు ఆయా ప్రాంతాలలో వ్యవహారికంగా ఆయా భాషలు ప్రాధాన్యం వహిస్తాయి.కన్యాకుమారి నుంచి కాశ్మీరు వరకూ, తిరుచునాపల్లి, కుంభకోణం, ఊటీ, కొడైకనాల్, మహబలిపురం, చెన్నై, మైసూరు,బెంగుళూరు, చిత్రదుర్గ, బృందావన్‌గార్డెన్స్, నందీహిల్స్, బేలూరు, హలిబేడ,త్రివేండ్రం,ఎర్నాకులం, కటక్, కోణార్క్, రూర్‌కెలా, భువనేశ్వరం,పూరీ, భోపాల్

, గయ,ప్రయాగ, కాశీ, లక్నో, అలహాబాద్, బొంబాయి, పూణే, బరోడా, మదుర, ఢిల్లీ, కురుక్షేత్రం,కలకత్తా, హరిద్వార్, ఋషీకేశ్,బదరీ, జైపూర్, చండీఘర్, అమృతసర్, జలియన్‌వాలా బాగ్, జమ్ము, మొదలైన అనేక ప్రదేశాలు నేను తిరిగినప్పుడు భాషాపరంగా సమస్యలు ఎదురైనా - వచ్చిన హిందీతో, ఇంగ్లీషుతో నెట్టుకు రావడం జరిగేది.

ఎవరిభాష వాళ్ళకి గొప్పది ! మన భాష మనకి గొప్పది !!

దేశ భాషలందు తెలుగు లెస్స !! మా తెలుగు తల్లికి మల్లెపూదండ !!

ఆంధ్ర మహా భారత,భాగవత, రామాయణ - గ్రంధాలు, కావ్యాలు, గొప్ప నవలలు, కథలు, కవితలు చదివి ఆస్వాదించ గలిగి నప్పుడే మన మాతృభాష గొప్పదనం తెలుస్తుంది. ఎంత మధురం !

చదువంటే జ్ఞానం ! చదువు మూడవనేత్రం !!

లోకంలో సుఖంగా బ్రతకడానికి చదువు చాలా అవసరం. జీవితంలో అడుగడుగునా చదువు అవసరం ఉంది. అది లేకుంటే అంధకారమే !

తమసోమా జ్యోతిర్గమయా !



చదవనివాడజ్ఞుండగు
చదివిన సద సద్వి లేక చతురత గలుగున్
చదువగ వలయును జనులకు ....

- అని భాగవతములోని పద్య భాగం చెప్పుచున్నది.

కమనీయమగు విద్య కామధేనువు భంగి
కామితార్థంబుల గలుగజేయు
ఎన్ని దేశంబుల కేగిన సాయమై
తల్లిచందంబున తన్ను బ్రోచు

విద్య మనోహరమైనదట ! కామధేనువు వలె సకలమైన కోరికలను తీరుస్తుందట! అంతే కాదు, ఏ దేశానికి పోయినను కన్నతల్లి వలె పోషిస్తుందట- అంటూ పంచతంత్రములో నారాయణ కవి చాలా బాగా చెప్పారు.

నా బాల్యంలో, నామకరణ మహోత్సవంనాడు, నా ఎదుట కొన్ని వస్తువులు ఉంచి నప్పుడు ప్రాకుతూవెళ్ళి , భగవద్గీత పుస్తకం పట్టు కొన్నానట .. ఆనాటి నుంచీ ...

తల్లీ నిన్ను దలంచి పుస్తకమున్ చేతన్ బూనితిన్ ... అంటున్నట్లు నేను పుస్తకము విడువలేదు.

బ్రతకడానికైతే బి.ఇ. డిగ్రీ నాకు చాలు ! విజ్ఞాన సముపార్జన కోసం ఎంతో కష్టపడి పది విద్యలు నేర్చాను. (అయినా ఆఫీసులో ఈర్ష్యతో ఏడ్చేవాళ్లు ఏడ్చేరు. ప్రమోషన్‌లలో హాని చేశారు. తానుగాని,తన పిల్లలు గాని పది విద్యలు నేర్చిఉంటే గొప్పలు పోయే బాస్‌లు, అదే తన సబార్డినేట్ నేరిస్తే ఈర్ష్య, ఏడుపులతో అన్యాయంచేస్తాడు. అది వేరే కథ !)

వినాయకనగరములో నా స్వంత భవనంలో స్వంత లైబ్రరీ ఉంది. కప్యూటర్ ఉంది. నిరంతరం చదువుతూ, రాస్తూ ఉంటాను.( మా నాన్నగార్కి స్వగ్రామం పాలకోడేరేలో స్వగృహంలో ఆధ్యాత్మిక గ్రంధాలయం ఉంది. గాజువాకలో నాస్వంత భవనంలో మాపెద్ద అబ్బాయి, రాజరాజు, అడ్వకేట్- స్వంత లైబ్రరీ ఉంది. మా ముగ్గురికీ - మూడు లైబ్రరీలు ఉండటం విశేషం!)

నేను తరచుగా పుస్తకాల కోసం అనేక గ్రంధాలయాలకు, పుస్తకాల షాపులకు వెళ్తుంటాను. నేను అమెరికా పర్యటించినప్పుడు ఈ అలవాటు వల్ల ఆరు నెలలు బాగా సద్వినియోగం అయ్యాయి. నూటయాభై పుస్తకాలు కొన్నాను. వెయ్యి పేజీల నోట్సు రాసుకొన్నాను. చాలా మంది అక్కడ గృహనిర్భందంలో ఉన్నట్లు భావిస్తారు. నాకు టైమ్ సరిపోలేదు . నాటకరంగం మీద అధ్యయనం చేశాను.

నాకు చదివి తెలుసుకోవాలనే జిజ్ఞాస- నేను తెలుసుకొన్నది పదిమందికీ చెప్పాలనే కోరిక !అందువల్లే పదకొండు వందల సభల్లో ప్రసంగాలు చేశాను. ఆకాశవాణి విశాఖ కేంద్రం నుంచి 1999 లో ప్రతిఉదయం మహనీయుల జయంతి/వర్ధంతి తిధుల సందర్భంగా నూటమూడు ప్రసంగాలు చేశాను.(నేను పారితోషికం తీసుకోలేదు.అయినా ఈర్ష్యతో చాలామంది అడ్డు పడ్డారు.వాళ్ల చెయ్యలేరు.వాళ్లకు చేతకాదు.అనితర సాధ్యం అని అందరికీ తెలుసు.నేను శతాధిక ప్రసంగాలు చేసి,నాకు నేను ఆగిపోయాను.ప్రత్యర్థులు ఏడవ లేక పోయారు.అది వేరే కథ )

నేను చదివింది.... చెప్పడం అలవాటుగానే కాకుండా , పుస్తకాలు రాసి, అక్షర రూపంలో భావవ్యక్తీకరణ చేసే అలవాటు కూడా ఉంది. నారచనలు , నా ప్రసంగాలు - లోక కళ్యాణం కోసమే ! సమాజశ్రేయస్సు కోసమే !

నాకు తెలుసున్న బాలకార్మిక వికాశకేంద్రంవారు ప్రధమ వార్షికోత్సవంలో ప్రదర్శించడానికి నాటిక రాసిపెట్టమని కోరినప్పుడు, అదే రోజు సాయంత్రం విద్యార్థులైన బాల కార్మికులను కలసి ముచ్చటించాను. వారి బాధలు.. గాథలు విన్నాను. ఆరాత్రే ఈ నాటిక రాశాను . అక్షరజ్యోతికి నేను పట్టే నివాళి ఈ నాటిక!

నన్ను ఆశీర్వదిస్తూ , ముందు మాటలు రాసిన కళాప్రపూర్ణ **డా॥ గణపతిరాజు అచ్యుతరామరాజు గార్కి శతకోటి నమస్కారములు. ఆయన ఇంకా కొన్నిపుస్తకాలకు** నన్ను ఆశీర్వదిస్తూ , ముందు మాటలు రాశారు. అవి కూడా పుస్తక రూపంలో రావలసి ఉంది. ఆయన ఈ లోకంలో లేరు. ఆయన ముందు మాటలు మిగిలి ఉన్నాయ్. ఆయన చిరస్మరణీయులు. నాకు ఆదర్శమూర్తులు. **( ఆయన కీర్తిశేషులు అయ్యే రెండు వారాల ముందు రాసిన ఈ మాటలు బహుశా సాహిత్యంలో ఆఖరి అక్షరాలు - నాకు ఆయన ఇచ్చిన ప్రోత్సాహం** ఆజన్మాంతం మర్చిపోలేను)

**సర్వేజనః సుఖినోభవంతు ! జైహింద్ !!!** **కొత్తపల్లి బంగార రాజు**

**ది. 26-01-2006**

ప్రయోగాత్మక నాటిక

# కనబడుటలేదు

(అక్షరజ్యోతి-బాలకార్మిక నాటిక)

---

**పాత్రలు :**

1. మాష్టారు
2. సింహాచలం - రాము తండ్రి - రైతుకూలీ
3. అప్పిగాడు - కిట్టిగాడి తండ్రి - రైతుకూలీ
4. కిట్టిగాడు - అప్పిగాడు కొడుకు- బాలకార్మికుడు
5. రాము - సింహాచలంకొడుకు- బాలకార్మికుడు

---

**రంగాలంకరణ (సెట్టింగ్) సూచనలు :**

( ఊళ్లో రావి చెట్టు వద్ద రచ్చబండ ప్రాంతంలో కథ జరుగుతుంది.

వాస్తవిక శైలిలో సెట్ వేయాలను కొనేవారు -

పల్లెటూరులో రావి చెట్టు వద్ద రచ్చబండను సెట్ గా వేసుకొనవచ్చును.

ప్రతీకాత్మకంగా ప్రయోగ శైలిలో సెట్ వేయాలను కొనేవారు -

ఎడమ ఎగువలో - క్లాత్ కప్పిన స్టూల్,

దాని మీద పుస్తకాలు చదువు కోవడానికి ఉపయోగించే స్టాండ్ ,

పుస్తకం ప్రక్కనే పొడవు కాండం గల దీపం సెమ్మె. అక్షరజ్యోతి - ప్రతీక )

---

**ప్రదర్శనకు సూచనలు :**

(ప్రయోగాత్మక నాటికగా ప్రదర్శించాలనుకొనేవారు -
ఆరుగురు కోరస్‌గా- యూనిఫారంలో ఉన్న విద్యార్థులను పాటలకు నృత్యాలు చేస్తూగాని, ఆడుతూ, పాడుతూ అభినయిస్తూన్నట్లు గాని, చెయ్యాలి- కోరస్ నాయకుడు మాష్టారు పాటలు పాడుతూ అభినయిస్తూ ఉంటారు.

మాష్టారు కవితలు పఠిస్తారు.

డప్పుకళాకారుడు డప్పు వాయిస్తూ, ప్రకటన చేస్తూ నాటిక ప్రారంభంలో కనిపిస్తాడు లేదా నేపథ్యంలోంచి కంఠ స్వరం వినిపించినా సరిపోతుంది.)

---

*(ప్రయోగాత్మక నాటికగా ప్రదర్శించాలనుకొంటే... ఇదీ ప్రారంభం !*

**- ప్రయోగాత్మక-దృశ్యం-1** - తెర తీసిన తర్వాత



డప్పు కళాకారుడు డప్పు వాయిస్తూ మూడు సార్లు ప్రకటన చేస్తాడు.

**డప్పు కళాకారుడు** : యావన్మందికి తెలియ జేయునది ఏమనగా.... ఈ రోజు సాయంత్రం మన స్కూల్లో కళావేదికలో సాంస్కృతిక కార్యక్రమం ఉందహోచ్...యావన్మంది ఈకార్యక్రమానికి రావాలోహోచ్...(వెళ్లును)

( **సూచన** : డప్పు కళాకారుడు పాత్ర ప్రవేశపెట్టడం వీలుకాకపోతే... తెరలోంచి కంఠస్వరం వినిపించవచ్చు)

**మాష్టారు** : (ప్రవేశం- భుజానికి వ్రేళ్లాడుతున్న సంచి లోంచి డైరీ తీసి, కవితలు పఠిస్తాడు. ఓ చేతిలో కలం ఉంది)

**కవిత - 1**

బాల కార్మికులు...
బాల కార్మికులు...
బాధలు
గాథలు
వేదనలు
నా ఎద రగిలింది !
నా కలం కదిలింది !!

ఆటలు ఆడే -
పాటలు పాడే
ప్రాయంలో -
చిరు ప్రాయంలో
బండ చాకిరీ -
వెట్టి చాకిరీ
బ్రతుకే నరకం ....

ఈ పని పిల్లలు
పసి పిల్లలు
రేపటి పెద్దలా ?
బావి పౌరులా ??
నా ఎద రగిలింది !
నా కలం కదిలింది !!



( కోరస్ : ఆరుగురు విద్యార్థులు యూనిఫారంలో పాటకు అభినయిస్తారు )

పాట-1 "**బాల కార్మికులు**"

పల్లవి : చిన్నోడా .... ఓ ... చిన్నోడా ....
నీ కష్టాలకు ఫలిత మేదిరా చిన్నోడా !
నీకు కన్నీరే మిగులుతోందిరా చిన్నోడా !!

చరణం 1 : పంట పొలాల పని చిన్నోడా !
పొద్దస్త మానూ పని చిన్నోడా !
పట్టెడన్నం కరువు చిన్నోడా !
నీ కష్టాలకు ఫలిత మేదిరా చిన్నోడా !

చరణం 2 : ప్రేవేటు కంపెనీలో చిన్నోడా !
తక్కువ కూలితో చిన్నోడా !
రక్తం పిండుతారు చిన్నోడా !
నీ కష్టాలకు ఫలిత మేదిరా చిన్నోడా !

చరణం 3 : కొలిమి తిత్తుల చక్రం తిప్పే చిన్నోడా !
నీ ఊపిరి తిత్తులు జాగ్రత్తరో చిన్నోడా !
నీ రోగాలకి మందు లేయరు చిన్నోడా !
నీ కష్టాలకు ఫలిత మేదిరా చిన్నోడా !

చరణం 4 : హోటల్లలో పనిరో చిన్నోడా !
రాత్రి పగలు చాకిరీ చిన్నోడా !
కంటి మీద కునుకు లేదురో చిన్నోడా !
నీ కష్టాలకు ఫలిత మేదిరా చిన్నోడా !

చరణం 5 : మేడ మిద్దెల్లో పాచి పని చిన్నోడా !
పదహారు గంటల పనిరో చిన్నోడా !
నీవు అద్దెకుండేది కమ్మల పాకే చిన్నోడా !
నీ కష్టాలకు ఫలిత మేదిరా చిన్నోడా !

---

( ప్రయోగం కాకపోతే ... ఇదీ ప్రారంభం !

1 వ, దృశ్యం ఊళ్లో రావిచెట్టు వద్ద రచ్చబండ ప్రాంతం.

సింహాచలం - కొడుకు రాము కనబడలేదని వెతుకుతూ, ఆవేదనలో ఉంటాడు.

రాము స్నేహితుడు - కిట్టిగాడు కనిపిస్తాడు )

**సింహాచలం** : కనబడుటలేదు.. మా రాము.. కనబడుటలేదు... కిట్టిగా నీకు కనిపించాడా ?

**కిట్టిగాడు** : లేదు.

**సింహాచలం** : ఒరేయ్ కిట్టిగా,చెప్పరా .. మా రాము కనిపించాడా ?

**కిట్టిగాడు** : లేదు.

**సింహాచలం** : మీరిద్దరూ కలిసే ఆడేవారు కదరా ? ఎక్కడ తగలడ్డార్రా?

**కిట్టిగాడు** : నాకు తెలియదు.

**సింహాచలం** : నిజం చెప్పు... వాడు నీకు చెప్పేవుంటాడు... నిజం చెప్పు.

**కిట్టిగాడు** : నాకు చెప్పలేదు. సత్యప్రమాణంగా చెప్పలేదు. బడి దగ్గర చూశావా?

**సింహాచలం** : అక్కడా లేడు.

**కిట్టిగాడు** : గుడి దగ్గర చూశావా?

**సింహాచలం** : అక్కడా లేడు.

**కిట్టిగాడు** : ఎవరింటికన్నా వెళ్ళేడేమో?

**సింహాచలం** : అందరిల్లకీ తిరిగాను. ఎక్కడా లేడు. నీకు తెలిసే ఉంటుంది. చెప్పటం లేదు. నిజం చెప్పు..వెధవా ... చెప్తావా లేదా ?

**కిట్టిగాడు** : నాకు తెలియదు. నిజంగా తెలియదు.

**మాష్టారు** : (ప్రవేశం)ఏమిటి సింహాచలం, వాడ్ని గదమయిస్తున్నావ్ ? ఏమటి సంగతి ?

**సింహాచలం** : మా రాము కనిపించటంలేదు బాబూ, వాడి సంగతి వీడికి తెలిసేవుంటుందని అడుగుతున్నాను.

**మాష్టారు** : ఏమయ్యాడు ? స్కూలుకి రాకపోతే, నువ్వే మానివెయ్యమన్నావేమోనని అనుకొంటున్నాను.

**సింహాచలం** : లేదు బాబు. ఎక్కడికో కనిపించకుండా వెళ్లిపోయాడు.

**మాష్టారు** : నీవల్లే వాడు అలాచేశాడు.వాడు చదువుకుంటానంటున్నాడు.నువ్వు వద్దు...వద్దు .. అని, నీకు సహాయంగా ఉండాలని, వాడ్ని కూలికి తీసుకొని పోతున్నావు. వాడికి అది ఇష్టం లేదు. అందుకే వాడు పారిపోయివుంటాడు.

**సింహాచలం** : ఓరినాకొడుకో ... ఎంత పని చేశాడో ... ఎక్కడికి పోయాడో, ఏమిటో? అయితే నావద్దకి వస్తాడో, రాడో ?

**మాష్టారు** : ఏరాకిట్టిగా, ఇక్కడ ఏంచేస్తున్నావురా ?

**కిట్టిగాడు** : మా అయ్య పని చెప్పాడు బాబు.

**మాష్టారు** : బడి మానేసి పని చెయ్యమన్నాడా?

**కిట్టిగాడు** : అవును బాబు.

**మాష్టారు** : బడి లేనప్పుడు పని చేసుకో ... కాని చదువు మానవద్ద న్నానా ?

**చదువు నేర్చుకో .. బ్రతుకు మార్చుకో ....**

**కిట్టిగాడు** : మీరు చదువు మానొద్దంటారు. మాఅయ్యేమో చదువుకొని ఏం సాదిస్తావురా? రాజ్యం ఏలాలా? కూలికి పోరా అంటున్నాడు, బాబు !

**మాష్టారు** : అనవసరంగా నీ చదువు చెడగొడుతున్నాడు, మీ అయ్య.

**అప్పిగాడు** : (వస్తూ) ఏంటి బాబూ మావాడ్ని నిలదీసి అడుగుతున్నారు.

**మాష్టారు** : అది కాదు అప్పిగా ... కిట్టిగాణ్ణి స్కూలు మానిపించొద్దని చెప్పాను కదా ?

**అప్పిగాడు** : చెప్పారు.. కాని **రెక్కాడితేగాని, డొక్కాడని బతుకులు బాబూ మావి**... నా సంపాదన చాలదు. వాడు కూలి చేస్తే గాని మేం అంతా బతకటం కష్టం బాబూ..నా ఒక్కడి కూలిమీదే కొంపంతా బతకటంకష్టం బాబూ..అందుకు వాడూ కూలికి వెళ్లాలి.

**మాష్టారు** : వాడి బతుకు నాశనం చేస్తున్నావ్. వాడు సంపాదించినా రోజుకి పది రూపాయిలు. పెద్దోడు అయితే యాభై రూపాయిలు సంపాదిస్తాడు. కాని చదువుకొని ఉద్యోగం చేస్తే ఐదు వందల రూపాయిలే కాదు, ఎంతైనా సంపాదిస్తాడు. అనవసరంగా వాడి జీవితాన్ని నాశనం చేయకు. **పని చేయవలసింది పెద్దలు - పిల్లలు కాదు. పిల్లలను పనికి కాదు- బడికి పంపాలి.**

**అప్పిగాడు** : మీరు ఎన్ని చెప్పండి బాబూ, వాడు చదవాలి, చదివిన చదువులు పాసు అవ్వాలి.. అప్పుడు ఉద్యోగం దొరకాలి .... సంపాదించాలి... అప్పటి వరకూ ఏం తిని బతకమంటారు. **మేం పేదోల్లం- మేం కూలోల్లం- మా బతుకులు ఇంతే**.. బాబూ- పదరా.. కిట్టిగా ... పదరా ...

**మాష్టారు** : పేదరికం పోవాలన్నా ... సంపద పెరగాలన్నా ... చదువు ఒక్కటే దిక్కు! పిల్లల్ని పనిలో పెడితే వారి మానసిక శారీరక ఆరోగ్యం దెబ్బ తింటుంది. తొందరగా ముసలి వాళ్లుగా అయిపోతారు. అనారోగ్యానికి గురయి దుర్భరజీవితం గడపాల్సి వస్తుంది... అప్పిగా...నువ్వు చిన్నప్పటినుంచీ వ్యయసాయకూలీగా పనిచేస్తూ ఎలా అయిపోయావో చూడు. నడుం వంగింది. ముఖం ముడతలు పడింది. అప్పుడే వార్ధక్యం మీద పడింది ... ఎప్పుడూ నీరసం ..అనారోగ్యంతో బాధ పడుతున్నావు.

**అప్పిగాడు** : మా కర్మ బాబూ ... ఇది మా కర్మ ...

**మాష్టారు** : కర్మ (వ్యంగంగా నవ్వి) గాలిలో దీపం పెట్టి దేవుడా ... అంటే ఎలా చెప్పు ... మన ప్రయత్నం మనం చేయాలి ... తప్పక బ్రతుకులు మారతాయి.

**సింహాచలం** : ఒరేయ్ ..అప్పిగా...మావోడు రాము కనిపించటం, లేదురా...నువ్వు చూశావేమిటి?

**అప్పిగాడు** : లేదురా ... నాకు కనిపించలేదు. ఏమయ్యాడేమిటి ?

**సింహాచలం : చాలా చోట్ల చూశాను. తెల్సిన వారందరినీ అడిగాను. వాడి జాడ తెలియ లేదు. ఎక్కడికో పారి పోయాడు కావును, ఎక్కడా కనిపించలేదు.**

**అప్పిగాడు** : సరిగ్గా చూశావా ? వాడే వస్తాడు లేరా ... కడుపు కాలితే వాడే వస్తాడు.

**సింహాచలం : ప్రొద్దుట ఎప్పుడో వెళ్లిపోయాడు. ప్రొద్దుగ్రుంకిపోయినా ఇంకా రాలేదు.నాకు గుబులుగా ఉందిరా..**

**మాష్టారు** : పేపర్లో ప్రకటన వేయించు. చదువు మాన్పించనని వాడు కనిపిస్తే ఏమీ తిట్ట నని, కొట్టనని రాయి. నువ్వు బెంగ పెట్టుకొని కూడు మానేసావని రాయి. వాడే వస్తాడు.

**సింహాచలం : పేపర్లో వేస్తేవస్తాడా బాబూ.**

**మాష్టారు** : అలాగే చెయ్యాలి. అందరూ అలాగే చేస్తారు. అలా చేస్తే, మళ్లీ నీ కొడుకురావడానికి అవకాశం ఉంది.

**సింహాచలం : నిజమా బాబు. అలాగే కానిద్దాం.**

**మాష్టారు** : కాని పేపర్లో వెయ్యడానికి ఐదారొందలౌతుంది.

**సింహాచలం : అయితే తెస్తాను బాబూ. కాస్త మీరు సహాయం చెయ్యాలి. పేపర్లో పడేటట్లు చూడండి. అప్పుచేసన్నా డబ్బు తెస్తాను, వస్తాను. (వెళ్లును)**

**అప్పిగాడు** : పదరా.... కిట్టిగా ... పద...

**మాష్టారు** : అప్పిగా ఒక్క మాట. విద్య లేని వాడు, వింత పశువయ్యావాడికి లోకజ్ఞానం తెలియదు. చదువుకొని ఉద్యోగం చేసే వాళ్లను గురించి ఒక్క సారి ఆలోచించు. నెలకి ఎన్ని వేలు సంపాదిస్తున్నారో తెలుసుకో. వాడి బంగారు భవిష్యత్తు నాశనం చెయ్యకు. నేటి బాలలే రేపటి పౌరులన్న సత్యాన్ని మర్చిపోకుండా వారి ఉన్నత భవితకు మనం పునాదులు వెయ్యాలి. వాడ్ని చదువుకోనియ్యి.

**కిట్టిగాడు** : అయ్యా మాష్టారు చెప్పినట్లు చదువు కొని, ఉద్యోగం చేస్తాను.

**అప్పిగాడు** : నోరుముయ్యరా.. చదువు లేదు.. ఉద్యోగం లేదు, పద. నాదగ్గర డబ్బు లేదు. పద. కూలికి పోవాల్సిందే ...

**మాష్టారు** : అప్పిగా నువ్వు ఎంత చెప్పినా వినవేం. సరే .. అనుభవించు. (***అందరూ వెళ్తారు***)

---

*(ప్రయోగాత్మక నాటికగా ప్రదర్శించాలనుకొంటే... ఇక్కడ నుంచి.. )*

**మాష్టారు**: పేదరికం...                                                    **కవిత - 2**

దారిద్ర్యం...

బ్రతక లేక

బడి మానిన

బాల కార్మికుడు

జానెడు గుడ్డా

పట్టెడు కూడూ

నీడకో గూడూ

బ్రతుకు భారం

బాల కార్మికుడు...          /   నా ఎద రగిలింది !   /   నా కలం కదిలింది !!

శక్తిని మించిన పని

తక్కువ వేతనం

ఎక్కువ పని గంటలు

చట్టాలు తెలియవనే

ఎదిరించి ప్రశ్నించరనే

బాల కార్మికులు ...      /  నా ఎద రగిలింది !   /   నా కలం కదిలింది !!

( కోరస్ : ఆరుగురు విద్యార్థులు యూనిఫారంలో పాటకు అభినయిస్తారు )

**<u>పాట -2</u>**                                                    " ***<u>అక్షరము - లక్ష్యము</u>*** "

పల్లవి :   అక్షరాలు నేర్వాలిరో ఓరన్న !

అక్షులు తెరవాలిరో ఓరన్నా !

లక్ష్యము ఎరగాలిరో ఓరన్నా !

లక్షణంగా బతకాలిరో ఓరన్నా !

చరణం:  అక్షరం రానోడికి

రక్షణే లేదు...   (రెండు సార్లు)

ఆక్షణం రాకుండా

శిక్షణ పొందు

చరణం :   అక్షర విజ్ఞానం

తక్షణ కర్తవ్యం

అక్షరా... జ్యోతి

సంక్షేమమ్ ఓరన్నా ...



( ప్రయోగం కాకపోతే ... ఇక్కడ నుంచి ...)

( 2 వ, దృశ్యం ఊళ్లో రావిచెట్టు వద్ద రచ్చబండ ప్రాంతం.)

**సింహాచలం : (నేల మీదే కూర్చొని ఉన్నాడు)**

**మాష్టారు** : (వార్తా పత్రికతో వస్తాడు)

**సింహాచలం : (ఆతృతతో లేచి) పేపరులో పడిందా ... బాబూ.**

**మాష్టారు** : పడిందయ్యా .. సంహాచలం.

**సింహాచలం : ఏది బాబూ. ఏది చూడనీయండి..**

**(పేపరు లాక్కొని ఆతృతతో చూస్తాడు.పేజీలు తిరగ వేస్తాడు)**

**మాష్టారు** : (నవ్వుతాడు)

**సింహాచలం : ఏంటి బాబూ. నవ్వుతున్నారు?**

**మాష్టారు** : (నవ్వు) పేపరు తిరగేసిపట్టుకున్నావ్. నీకు ఎలా కనిపిస్తుంది? అయినా నీకు చదవటం వచ్చా?

**సింహాచలం :లేదు బాబూజ మీరే చదవండి (పేపరు ఇచ్చి) నాకు చదువు రాదు.**

**మాష్టారు** : కనబడుటలేదు. పేరు : రాము. వయస్సు: 12 సం॥ లు.బాబూ రామూ నీవు కనిపించుటలేదు. నాకు బాధగా ఉంది, అమ్మ ఇంకా బాధపడుతోంది.మేంఅన్నం తినటంలేదు.నిద్రపోవటం లేదు.నీకోసం ఎదురు చూస్తున్నాము.నిన్ను తిట్టం-కొట్టం - నీ ఇష్టం వచ్చినట్లు చదివిస్తాం. బాబూ తిరిగిరా... ఇట్లు- మీ నాన్న- సిహాచలం.

**సింహాచలం: బాబూ...(ఏడుస్తాడు) మాష్టారూ...ఇది మావాడు చదవగలడు కదా?నేనే వాణ్ణి బడికి మాన్పించేసే వాణ్ణి. ఇప్పుడు ఎలా? మాష్టారు.. ఇది వాడు చదవగలడో? లేడో?**

**మాష్టారు** : చదవగలడు.. చదివితే ... తప్పక వస్తాడు.

**సింహాచలం : నా బాబు ఇది చదవగలడో? లేదో ?**

**మాష్టారు** : ఇదిగో ఫొటో కూడా వేయించాము కదా?దీన్ని చూచిన వాళ్ళు ఎవరైనా రామూతో చెప్తారు. తప్పక వస్తాడు.

**సింహాచలం : (బాధగా) నాకు చదువు రాదు. మీరు చదువుకున్నారు. అందుకే నా మనసులో మాట రాశారు.బాబూ... కంటి మీద కునుకు లేదు.వాడు వెళ్ళిపోయిన నాటి నుంచి అన్నం ముట్టలేదు. ఇది నిజం. ఇది నా బాబు చదవాలి. నాబాధ తెలియాలి.. తెలిసి రావాలి.. తిరిగి రావాలి.**

**మాష్టారు** : బెంగ పడకు ... తిరిగి వస్తాడు.

**సింహాచలం** : బాబూ.ఈ మాత్రం వాడు చదవగలడు కదా? చదవగలిగితే నా బాధ అర్థం అవుతుంది. వెంటనే వచ్చేస్తాడు.

**మాష్టారు** :చూశావా ... సిహాచలం . నువ్వు ఎంత బాధ పడుతున్నావో .. వాడికి అబ్బిన అక్షర

జ్ఞానంతో నీ బిడ్డ నీ దరికి చేరతాడని ఆశపడుతున్నావు. చదువు ఎంత ముఖ్యమైందో బోదపడిందా?

**సింహాచలం :** తెలిసొచ్చింది బాబూ. వాడ్ని చదివిస్తాను. నాకు చదువు లేదు. మీరు చదివి, వినిపించారు. ఈ ఉపాయం చెప్పారు. బాగా రాసి, పేపర్లో వేయించారు. నా బిడ్డ నా దగ్గరకి వచ్చే ప్రయత్నం చేస్తున్నారు. మీరు చదువుకున్నోరు, తెలివైనోరు. మీ మేలు మర్చి పోలేను.. బాబూ...

**కిట్టిగాడు** : (పరుగున వస్తూ) మాష్టారూ ... మాష్టారూ ...

**మాష్టారు** : ఏమయిందిరా ?

**కిట్టిగాడు** : రాము కనిపించాడు.

**సింహాచలం :** రాము కనిపించాడా .... ఎక్కడ బాబూ...

**కిట్టిగాడు** : రైల్వే స్టేషన్ దగ్గర, మా చిన్నాన్నకి కనిపించాడట...

**సింహాచలం :** ఎప్పుడు ?

**కిట్టిగాడు** : అప్పుడే .. ఆరోజే ..రైలెక్కి వెళ్లిపోయాడట ...

**సింహాచలం :** ఎంత పని చేశాడు. వాడికి **చదువే ముద్దు అని - పని వద్దు** అనేవాడు. నేనే చదువు వద్దన్నాను.అందుకే కోపగించుకొని వెళ్లిపోయాడు.ఎక్కడికి వెళ్లాడో?ఏమిటో?

**అప్పిగాడు** : (వస్తూ) ఏరా కిట్టిగా... ఇక్కడున్నావ్.. పనీ -పాటూ లేదు? నడవరా పనిలోకి (కొడతాడు) ఎదవా, పదరా, ఎదవ.



**కిట్టిగాడు** : అయ్యా ఆగు కొట్టకు. అయ్యా ఆగు... కొట్టేవా...నేనూ రాములా పారిపోతాను... పారిపోతాను అంతే.

**అప్పిగాడు** : ఏంటిరా .. కూశావ్? నాలుగు తగిలిస్తే దారిలోకి వస్తావ్.

**మాష్టారు** : ఆగు..అప్పిగా..ఆగు..ఎందుకు ఆ పసివాడ్ని కొడతావ్? మంచిగా చెప్పు వాడేవింటాడు.

**అప్పిగాడు** : చెప్పాను, బాబూ.ఇంక లాభం లేదు.గొడ్డును బాధినట్లు బాదాలి.అంతే(కొడతాడు)

**సింహాచలం :** ఒరేయ్ అప్పిగా...వాడ్ని కొట్టకురా...మా రాము వెళ్ళిపోయినట్లు .. వెళ్ళిపోతాడేమోరా.. వాడ్ని కొట్టకురా.. పిల్లోడు వెళ్ళిపోతే ఆ బాధ నీకు తెలియదురా.. నాకు తెలుసు. **పిల్లల్ని ప్రేమించాలి- ద్వేషించకూడదురా ...**

**మాష్టారు : కిట్టిగా.. ఏంటిరా.. నువ్వు చెప్పు..**

**కిట్టిగాడు** : మాష్టారు నాకు చదువు కోవాలని ఉంది. అందరిలాగా చదువుకుటాను. పనిలోకిపోతే కష్టంగా ఉంది. బండపని చేస్తున్నారు. ఈ మోత నేను మోయలేను. ఇంచక్కా

చదువుకొని ఆఫీసుల్లోనో, ఫ్యాక్టరీల్లోనో పని చేస్తాను.అప్పుడు 8 గం॥లు పని.ఇప్పుడు రోజంతా పని చేయిస్తున్నారు.

**మాష్టారు** :మొత్తానికి ఒక ఆలోచనకి వచ్చావన్నమాట. అప్పిగా .. చూశావా. నీ కొడుకు ఎంతగా భావి జీవితం గురించి ఆలోచిస్తున్నాడో. ఎంత బుద్ధిమంతుడయ్యాడో ...

**కిట్టిగాడు** :మాష్టారు,నేను ఉద్యోగం చేస్తే..మా అయ్యకి, అమ్మకి కూడెట్టి ,కూర్చోబెట్టి పోషిస్తాను.

**సింహాచలం : ఎంత మాటన్నావు బాబు ... చదువుతో పాటు ఎంత జ్ఞానం సంపాదించావు. ఎంత ఎదిగి పోయావు!**

**కిట్టిగాడు** : మా అయ్య పెద్దోడు అయిపోయినాడు. ముసలోడు అయిన తర్వాత పనిచెయ్యలేడు. అప్పుడు మందులికి -మాకులికి -తిండికి, నా కూలి డబ్బులయితే చాలవు. అదే ఉద్యోగం ఐతే, చాలా డబ్బులు.. అందరికీ సరిపోతాయి.

**మాష్టారు** : అప్పిగా- వాడిపాటి బుద్ధి నీకు లేదురా .. విన్నావా ... వాడు పని ఎగ్గొట్టాలని కాదురా, స్కూలుకి వచ్చేది. బాగా చదివి, ఉద్యోగం చేసి డబ్బులు సంపాదించి, మిమ్మల్ని పోషించాలని ఆలోచింస్తున్నాడు.

**సింహాచలం** : ఎంత మంచి ఆలోచన ! అవును ... చదువులు నేర్చినప్పుడే.బ్రతుకులు మారేది.

**మాష్టారు** : ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు ఇస్తోంది. ఉచితంగా చదువు చెప్పిస్తోంది. ఉచితంగా వైద్యం చేయిస్తోంది. మధ్యాహ్నం భోజన పథకం పెట్టింది. స్కాలర్ షిప్‌లు ఇస్తోంది. నీకు బాధేంటి -చెప్పు?

**సింహాచలం : నొసటి రాతలు మారాలంటే -చేతి రాతలు రావాలి !**

**మాష్టారు** : **చదువుకున్న బాలలు - దేశ ప్రగతికి సోపానాలు** - అని గుర్తుంచుకోవాలి. **బాలలు జాతీయ సంపద ! వారిని పంపాలి విద్యకు, పనికి కాదు.**

**సింహాచలం** : వాడ్ని చదువు కోనియ్యిరా ... వాడి మాటే నిజం.

**అప్పిగాడు** : ఒరేయ్ కిట్టిగా .. నిన్ను అర్థం చేసుకోలేదురా. నిన్ను తిట్టాను. కొట్టాను. పని ఎగ్గొట్టి బడికి పోతున్నావనుకొన్నాను. మాష్టారు చదువు కొన్నారు. ఎంతో నచ్చజెప్పారు. నేను విన లేదు. నువ్వు కాస్త చదివావో, లేదో... నువ్వు కూడా మాష్టారులాగే చెప్తున్నావు. నేను చదువు లేని వాన్ని.. ఇకనైనా వినాలి. అలాగే నీ ఇష్టం వచ్చినట్లు కానియ్యి...



**కిట్టిగాడు** : మా నాన్న మంచివాడు ( కౌగిలించుకొంటాడు) **(తర్వాత అందరూ వెళ్లిపోతారు)**

---

*(ప్రయోగాత్మక నాటికగా ప్రదర్శించాలనుకొంటే... ఇక్కడ నుంచి.. )*

**మాష్టారు :** **కవిత - 3**

| | |
|---|---|
| గనిలో, వనిలో, కార్ఖానాలో... | బాల కార్మికులు |
| క్వారీల్లో,షాపుల్లో, హోటళ్లలో, | బాల కార్మికులు |
| బస్సుస్టాండుల్లో, రైల్వేస్టేషన్లలో, | బాల కార్మికులు |
| గాజు, ఇత్తడి, తాళం తయారీల్లో, | బాల కార్మికులు |
| రాతిని పాలిష్ చేస్తూ, డైమండ్ పాలిష్ చేస్తూ, | బాల కార్మికులు |

ఆ పరిశ్రమల్లో
పరిశ్రమించటం
ప్రమాదభరితం .....
అయినా,
బాల కార్మికులు...
నా ఎద రగిలింది !
నా కలం కదిలింది !!

ఊరూ, వాడా ,
రాష్ట్రం, దేశం ,
ప్రపంచమంతా...
వందలు, వేలూ,
లక్షలు, కోట్లు,
ధరిత్రి అంతా...
బాల కార్మికులు...
నా ఎద రగిలింది !
నా కలం కదిలింది !!



పాట -3 పల్లవి : మారాలి.... మారాలి... "***బాల కార్మిక చట్టాలు***"

ఈ రోజులు మారాలి...

మారాలి.... మారాలి...

ఈ సంఘం మారాలి...

బాల కార్మికులు

లేకుండా నిర్మూలించాలి....

బాలల హక్కులకై

చట్టాలు తేవాలి....

చరణం : పెద్దలు పనికి పోవాలి !

బాలలు బడికి రావాలి ! (రెండు సార్లు)

బాలలు బ్రతుకులు మారాలి...

ప్రగతికి బాట కావాలి....

చరణం : పెద్దలు గునపము పట్టాలి !

పిల్లలు బలపము పట్టాలి !

పిల్లలు పైపై చదువులు చదవాలి !

ఉద్యోగాలే చెయ్యాలి ... పెద్ద ఉద్యోగాలే చెయ్యాలి !

---

( ప్రయోగం కాకపోతే ... ఇక్కడ నుంచి ...)

( 3 వ, దృశ్యం ఊళ్లో రావిచెట్టు వద్ద రచ్చబండ ప్రాంతం)

**కిట్టిగాడు** : (పుస్తకాలు పట్టుకొని, బడినుంచి వస్తుంటాడు)

**అప్పిగాడు** : (ఎదురువస్తూ) బడి అయిపోయిందా ?

**కిట్టిగాడు** : అయింది రేపటి నుంచి శెలవలు.

**అప్పిగాడు** : సెలవల్లో అన్నా కూలిపని చేస్తావా, లేదా ?

**కిట్టిగాడు** : ఓ.. అలాగే... శెలవల్లో పని చేస్తాను.బడి ఉన్నప్పుడు బడికి పోతాను.

**అప్పిగాడు** : మా కిట్టిగాడు మంచివాడు(కౌగలించు కొంటాడు)ఒరేయ్ నేను ఊళ్లోకి వెళ్లి వస్తాను

**కిట్టిగాడు** : అయ్యా ఎక్కడికి ...?

**అప్పిగాడు** : పులి రాజు గారికి డబ్బులు ఇవ్వాలి.

**కిట్టిగాడు** : దేనికి?

**అప్పిగాడు** : ఆయన దగ్గర అప్పు తీసుకొన్నాను రా .. బాకీ ఉన్నాను.

**కిట్టిగాడు** : ఎంత ? (మాష్టారు, సింహాచలం వచ్చి, దూరంగా నిలబడి గమనిస్తుంటారు)

**అప్పిగాడు** : వెళ్లిన దీపావళికి నాల్గువందలు అప్పుతెచ్చాను. నెలనెలా యాభైకట్టేస్తున్నాను.

మళ్లీ దీపావళి పండగ వచ్చింది. అయినా అప్పు తీరలేదు.ఎప్పటికి చెల్లుతుందో - ఏమిటో ? వాయిదా కట్టకపోతే పులిరాజు కోప్పడి పోతున్నాడు.కస్సు - బుస్సు లాడుతున్నాడు.... మండిపడుతున్నాడు.

**కిట్టిగాడు** : (వేళ్లతో లెక్క పెట్టి)అయ్యా..ఎక్కువ కట్టేశావురా.నీవు తీసుకున్నది నాల్గువందలు.ప్రతి నెలా ఏభైకట్టేశావు. అంటే పదకొండు నెలలు ఐదు వందల యాభై రూపాయిలు కట్టేశావు. ఈ యాభైతో ఆరువందలు అవుతుంది. అంటే ఎక్కువైపోయింది.

**అప్పిగాడు** : అయ్య బాబోయ్... అయ్య బాబోయ్... ఎంత దోచేశాడు?

(అటు చూచి) మాస్టారు... ఇది నిజమా ?

**మాస్టారు** : అవును .. నిజమే !

**అప్పిగాడు** : వాడు సరిగ్గా లెక్క కట్టేడో లేదో ? మీరన్నా చెప్పండి బాబు.

**మాస్టారు** : కిట్టిగాడికి లెక్కలు రాకపోవడం ఏమిటి? వాడు కట్టిన లెక్క కరెక్టు. అది అంతే.

**అప్పిగాడు** : అదేమిటి బాబు , పులిరాజు అలా అంటున్నాడు. మండి పడుతున్నాడు. వాయిదా లేటు అయ్యిందని - అంతు చూస్తానంటున్నాడు. బాబూ.. అసలే వాడు మంచి వాడు కాదు. అందుకే ఈ యాభైరూపాయలు పట్టుకెళ్లుతున్నాను.

**మాస్టారు** : నీకు అక్షర జ్ఞానం లేదు. అందుకే వాడు నీ దగ్గర దోచుకొంటున్నాడు. ధర్మవడ్డీ అయితే పర్వాలేదు.

**అప్పిగాడు** : మా కిట్టిగాడు చెప్పాడు గాబట్టి సరిపోయింది. లేకపోతే పేపు ఇంకా నష్ట పోదును. నాకు చదువు లేదని దగా చేస్తున్నాడు. ఎంత మోసం !

**సింహాచలం : బాబూ.. నేనూ అతన్నుంచి అప్పు తీసుకొన్నాను.బాకీ వాయిదాలుగా కడుతున్నాను. అప్పు తీరలేదు. మీరు ఒకసారి లెక్క కట్టాలి.**

**అప్పిగాడు** : పదండి..అంతా అక్కడికి వెళ్దాం.మాస్టారు లెక్కలుకట్టి పులిరాజుకి బుద్ధిచెప్తారు.

**సింహాచలం** : పదండి ...పులి రాజు దగ్గరకి ... **(అంతా బయలుదేరారు)**

**( 4 వ, దృశ్యం ఊళ్లో రావిచెట్టు వద్ద రచ్చబండ ప్రాంతం)**

(అప్పిగాడు, సింహాచలం, కిట్టిగాడు, మాస్టారు -అందరూ పులి రాజు దగ్గరకి బయలుదేరారు ఇంతలో .....ఓ కొత్త కుర్రోడు ఎదురు వచ్చాడు. కొత్త బట్టలు, కళ్ళజోడు, కాళ్లకు బూట్లు . చేతిలో సూట్ కేస్ . తలకి టోపీ ఉన్నాయి)



**కొత్త కుర్రోడు** : గుడ్ ఈవినింగ్ ... మాస్టారు !

**మాస్టారు** : ఎవరు ?

**కొత్త కుర్రోడు** : మాస్టారు .. నేను...

**మాస్టారు** : !? (ఆశ్చర్య ... తర్వాత తెలిసింది)

**కొత్త కుర్రోడు** : డాడీ..డాడీ.. ( సింహాచలంతో )

**సింహాచలం** : ఎవరు? ఏంటి? డాడీయా? నేనా?

**మాష్టారు** : సింహాచలం..ఇంకా గుర్తుపట్ట లేదా?

**సింహాచలం** : గుర్తుకు రావటం లేదు...

**కొత్త కుర్రోడు** : నేను డాడీ ..నేను.( కళ్ళజోడు, టోపీ తీస్తాడు )

**సింహాచలం** : రాము.. నువ్వా..నాన్న అనేవాడివి.. ఇప్పుడు డాడీ అంటున్నావు? బాబూ...రామూ. (కౌగలించుకొంటాడు)

**కిట్టిగాడు** : ఒరేయ్ .. రామూ...

**రాము** : కిట్టిగా ..బాగున్నావా ?(చేతులు పట్టుకున్నాడు)

**సింహాచలం** : ఎక్కడికి వెళ్లావు.. బాబూ ..

**మాష్టారు** : ఎక్కడికి వెళ్లితే ఏమిటి ? మొత్తానికి బాగు పడ్డాడు.

**సింహాచలం** : ఒరేయ్.. నువ్వు వెళ్లిపోయిన నాటి నుంచి ఒకటే బెంగ.. మనసంతా అదోలా అయిపోయింది.

**అప్పిగాడు** : ఎంతో బాధ పడ్డాడు...కంటి మీద కునుకు లేదు.

**మాష్టారు** : అన్నం సరిగా తింటం లేదు.

**కిట్టిగాడు** : ఒరేయ్.. రామూ... ఎంత మారిపోయావురా? నువ్వు చదువుతున్నావా?

**రాము** : చదువుతున్నాను. మరి నువ్వు ?

**కిట్టిగాడు** : చివరికి మా అయ్య ఒప్పుకొన్నాడు, చదువు కోవడానికి.. అందుకే బడికి వెళ్తున్నాను. చదువుతున్నాను...

**రాము** : మంచి పని చేశావు .చదువు మాత్రం మానకు.

**మాష్టారు** : రామూ.ఏమిటి నీలోఇంత మార్పు?ఏమయ్యింది.నువ్వు కనబడకుండా ఎక్కడకివెళ్లావు.

**రాము** : మా అయ్య చదవటానికి ఒప్పుకోవటం లేదని, పట్నం రైల్లో బయలు దేరాను. ఓ నిర్మాత కనిపించారు.పరిచయం అయ్యారు. సినిమా తీస్తున్నారట! నా గురించి వివరాలు అడిగి, సినిమాలో ఓ వేషం ఉంది వేస్తావా -అని అడిగారు.. ఏ పని అయినా పర్వాలేదు చేస్తాను, కాని, నాకు చదువు కోవాలనివుందని చెప్పాను. ఆయన వెంట కూడా తీసుకొని వెళ్లారు.సినిమాల్లో నటిస్తున్నాను.ప్రైవేటుగా చదివిస్తున్నారు.

**కిట్టిగాడు** : సినిమాలో వేషం వేస్తున్నావా ?!

**రాము** : నేను బాగా నటిస్తున్నానని, మరో డైరెక్టర్ గారు ఇంకో సినిమాకి తీసుకొన్నారు. ఉండటానికి ఓ గది ఇచ్చారు.బోజనం పెడుతున్నారు. డబ్బులు కూడా ఇస్తున్నారు.

**అప్పిగాడు** : ఎంత మారిపోయావు. ఇది నిజమా ? కలా?

**రాము** : అయ్యా .. ఆ నిర్మాత గారే పేపర్లో చూశారు. నన్ను ఇంటికి పంపించారు. నీకు కనిపించి , మళ్లీ షూటింగ్ రోజుకి వచ్చేయ మన్నారు.

**సింహాచలం :** మాష్టారు గొప్ప సహాయం చేశారు. పేపర్లో వేయించారు.నా కొడుకు నాకు దక్కాడు.

**రాము** : అయ్యా.. నేను ఆ కాస్త చదువు చదివినందుకు డైలాగులు చదవ గలిగాను, చెప్పగలిగాను. చదువు రాకపోతే.. వేషం కట్టే వాడినే కాదు. అంతా నా అదృష్టం !

**సింహాచలం** : అంతా దేవుని దయ .. నాకు బుద్ధి వచ్చింది.

**రాము** : అయ్యా..ఆ నిర్మాతగారు డబ్బు ఇచ్చారు. నీకు ఇచ్చిరమ్మన్నారు. ఇదిగో ఐదువేలు

**సింహాచలం** : ఐదు వేలా !! అయ్యో.. ఎంత డబ్బు .. ఐదు వేలా !!!

**మాష్టారు** :చూడు సింహాచలం మీ రాముా ఎంత సంపాదిస్తున్నాడో ? నీ కష్టాలన్నీ పోయినట్లే .. రాముా బడిలో బాగా చదివేవాడు- చురుకుగా ఉండేవాడు, ఆటలు,పాటలు, నాటకాల్లో పాల్గొనేవాడు. వాడి టేలంట్‌తో సినీమాల్లో నటించి సంపాదించాడు. నీ నుంచి పారిపోవాలని కాదు. ఈ విధంగా నీకు బుద్ధి చెప్పాడు. తెలిసిందా?

**రాము** : ఇదిగో తీసుకో అయ్యా.. ఈ ఐదు వేలు నీకే.. నేను ఇంకా బాగా సంపాదించిం తర్వాత నిన్ను, అమ్మని, తమ్ముణ్ణి, చెల్లిని అందర్నీ పట్నం తీసుకుపోతాను. తమ్ముణ్ణి, చెల్లిని **మళ్లీ బడికి** పంపి చదివిస్తాను.

**సింహాచలం** : మా రాముా మంచివాడు. చదువు వల్లే గొప్పోడు అయ్యాడు. మాకుటుంబం లోనే గొప్పోడు. మా రాముా చదువు కోవాలి. **అందరూ చదువుకోవాలి !**

**అప్పిగాడు** : అవును. **అందరూ చదువు కోవాలి**. మనకి చదువు ఎలాగూలేదు.వాళ్లనైనా చదివించాలి.

**మాష్టారు** : **నేటి బాలలే రేపటి పౌరులు** . అందుకు పిల్లలు తప్పకుండా చదవాలి.

**జాతి పెన్నిధులు బాలలు- భావి భారత సారధులు** .

**సింహాచలం** : మాష్టారు. ఇక మేము ఇంతే... మాకు చదువు లేదు.

**అప్పిగాడు** : అవును .. మాకు చదువు లేదు. మా బ్రతుకులు ఇంతే ...

**మాష్టారు** : బాధ పడకండి. వయోజన విద్యాకేంద్రాలున్నాయి. మీలాంటి వయస్సు మళ్ళిన వాళ్ళు, ప్రొద్దల్లా పని చేసి, **రాత్రి పూట బడిలో** చదువుకో వచ్చు. అలా ఎందరో అక్షరజ్ఞానం సంపాదిస్తున్నారు. లోకజ్ఞానం కూడా సంపాదిస్తున్నారు.

**సింహాచలం** :ఒరేయ్ అప్పిగా, మనం కూడా **రాత్రి బడికి వెళ్దామురా.. చదువుకుందాంరా..**

**అప్పిగాడు** : అలాగే లేరా... మన పిల్లలు చదువుకొంటుంటే మనం చదువుకోకపోతే ఎలా చెప్పు? **చదువుకుందాంరా..**

సింహాచలం: **మప పిల్లలు చదువుకోవాలి. ఉద్యోగాలు చెయ్యాలి. వాళ్ల ఉత్తరాలు రాస్తే మనం మనం చదువుకోగలగాలి. అందుకే మనం చదువు నేర్చుకోవాలి.**

**మాష్టారు** : అవును. అందరూ చదువు కోవాలి. అందరికీ విద్య- అందరి బాధ్యతా- కావాలి. అక్షరజ్ఞానంవల్లే అందరి బ్రతుకుల్లోకి కాంతివస్తుంది.(నాటికకు ఓ ముగింపు)

---

*(ప్రయోగాత్మక నాటికగా ప్రదర్శించాలనుకొంటే... ఇక్కడ నుంచి.. )*

**మాష్టారు** : (ఒక్క క్షణం ఆగి) వీళ్లు మారారు.. ఇంకా ఎందరో మారాలి.. ఇది చరమ గీతం కాదు. బాలకార్మిక వ్యవస్థ అంతం అయ్యేవరకూ నేను కవితలు ఆలపిస్తూనే ఉంటాను. మరోచోట ప్రారంభిస్తాను.

**మాష్టారు** : కవిత - 4

బాలల పండగలు !

అవిగో...బాలల పండగలు !

నవంబరు పదునాలుగు
చాచా నెహ్రూ జన్మదినాన
జాతీయ బాలల దినోత్సవం !
జూన్ ఒకటి నాడు
ప్రపంచ బాలల దినోత్సవం !
ఏప్రియల్ ముప్పైనాడు
అంతర్జాతీయ
బాల కార్మిక దినోత్సవం !
ఈ దినాలు తద్దినాలు !!

నా ఎద రగిలింది !
నా కలం కదిలింది !!

బాలలు రేపటి పౌరులు !
బాలలు చదవాలి !
నిర్భంధంగా ప్రాధమిక విద్యనేర్వాలి !
ఉచితంగా ప్రాధమిక విద్య నేర్వాలి !
ప్రభుత్వ ఆర్ధిక సహాయం చెయ్యాలి !

పేదరికం నిర్మూలించాలి !
నిరుద్యోగ సమస్య తీర్చాలి !

- బాల కార్మిక చట్టాలు అమలు చేయాలి !
- ప్రజలు చైతన్యం కావాలి !
- ప్రభుత్వం కదలి రావాలి !

**(కోరస్,నట,సాంకేతిక బృందం-అంతా ప్రవేశించి-మాష్టారు గొంతుతో కలిపి నినాదాలు చేస్తారు)**

------------------------------ శుభం ------------------------------

# ప్రదర్శనలు - వివరణలు

---

రచన : ది. 08-11-1996

మొదటి ప్రదర్శన : ది. 14-11-1996 - జాతీయ బాలల దినోత్సవము

ప్రదర్శకులు : బాల కార్మిక విద్యా వికాశకేంద్రం (బి.హెచ్.పి.వి. ఎదుట)

**NCLP - National Children Labour Project**

**Sponsured by Govt. of India Labour Welfare Dept.-O.C.R.C.D.**

(కవితలు, పాటలు - ఈ ప్రదర్శనలో ఉపయోగించ లేదు)

---

రెండవ ప్రదర్శన : ది. 17-09-1998 - **Engineer's Day Celebrations**

ప్రదర్శకులు : " నటాలి " **(Experimental Theatre Centre)**

: **Heavysels Club** (బి.హెచ్.పి.వి. కళాభారతి)

(కవితలు, పాటలు - ఈ ప్రదర్శనలో ఉపయోగించబడినవి)

**పాత్రలు** : పాత్రదారులు

1. మాష్టారు - శ్రీ బి.త్రిమూర్తులు
2. సింహాచలం - శ్రీ టి.సాంబశివరావు
3. అప్పిగాడు - శ్రీ ఎల్ . రాజా రఘుపతి రావు
4. కిట్టిగాడు - చి॥ పి.కనక రాజు
5. రాము - చి॥ ఎన్.వి.పి.ఎస్. నిహార్

కోరస్ : యూనిఫారంలో ఉన్న ఆరుగురు విద్యార్థులు - యం.మహేశ్వర రావు, శ్రీనివాసరావు, డి.సురేష్, టి. నవీన్‌చంద్, ఎన్.ఉమాసాగర్, పి.ఎస్.ఎన్.రెడ్డి

సంగీతం : శ్రీ డి.వి. రమణ (దర్శకత్వం & కీ-బోర్డు), శ్రీ టి. మధుసూధనరావు (తబలా); శ్రీ జి. పాపారావు (ఫ్లూట్) ; శ్రీ ఇ. సుందరరావు (రిథమ్)

గాయకులు : శ్రీ ఎస్.ఎ.రషీద్ ; శ్రీ కె.రమణయ్య; శ్రీ మస్తాన్

మేకప్,లైటింగ్,సెట్స్, నిర్వహణ, దర్శకత్వం :

**Er. కొత్తపల్లి బంగార రాజు (రారాజు)**

---

రెండవ ప్రదర్శన : ది. 01-10-1998

( దసరా పండగ కార్యక్రమాలలో)

**B.H.P.V. Community center**







- స్వల్ప మార్పులతో పై నటాలి నట బృందం మరో ప్రయోగం చేసింది. రంగస్థలము కుడి ఎగువలో నటులందరూ ప్రదర్శన కాలమంతా కూర్చొనిఉండి-అవసరాన్నిబట్టి దృశ్యంలోకి వెళ్లి పాల్గొని, నటించి వచ్చికూర్చొంటారు.దీనివల్ల నటులు MOOD లో ఉండటానికి ఇది ఒక పద్ధతి.

(కవితలు, పాటలు - ఈ ప్రదర్శనలో ఉపయోగించబడినవి)

--------------------------------------------------------------------------------

**నాల్గవ ప్రదర్శన** : ది. 07-11-2001 -పాఠశాల పంచమవార్షికోత్సవము.

**ప్రదర్శకులు** : పెందుర్తి- జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల-

(ఉత్తమ జాతీయ బహుమతి గ్రహీత -శ్రీ బి.బ్రహ్మానందరావు ,హెచ్.యం. ఆధ్వర్యంలో)

పర్యవేక్షణ : **రారాజు** (కవితలు, పాటలు - ఈ ప్రదర్శనలో ఉపయోగించ లేదు)

--------------------------------------------------------------------------------

ఐదవ ప్రదర్శన : ది. 05-09-2003 -వినాయక చవితి ఉత్సవము.

ప్రదర్శకులు : ప్రియదర్శిని యువజన సేవా సంఘం- ప్రియదర్శిని కోలనీ.

దర్శకత్వం : **రారాజు** (కవితలు, పాటలు - ఈ ప్రదర్శనలో ఉపయోగించబడినవి)

## ---------------- Er. కొత్తపల్లి బంగార రాజు ( రారాజు ) రచనలు ------------------

* **నా నా టి నా టి క కథలు** ( నా కథలు నాటి కథలు నాటిక కథలు ) **30** రూ॥లు
  **కోతివిద్యలు కూటికొరకే** ( జంతు సంరక్షణ-మూకాభినయ నాటిక కథ )
  **మనసారా...మాను సారా...** ( మధ్యపాన నిషేధం-మూకాభినయ నాటిక కథ )
  **చంద్రిక** ( జానపద నృత్య గేయనాటకం )

* **'ఏకోనారాయణ'** ( ఏక పాత్ర నాటిక ) తెలుగులో తొలి ప్రయోగం ! **15** రూ॥లు
  -ఏక పాత్ర నాటికను రచించి తెలుగు నాటకరంగంలో నూతన ఒరవడి సృష్టించారు. -'ఈనాడు'
  **'మనిషి లో మనిషి'** ( ఒకటిన్నర నిమిషాల నాటిక-మూకాభినయ నాటిక కథ )
  ఒకటిన్నరనిమిషాలలో ముగిసిపోయే నాటికరచించి యావత్నాటకరంగంలోనే సంచలనం సృష్టించారు.
  **'ఎంకి'** ( జానపద నృత్య గేయ నాటకం) నండూరి ఎంకి పాటలతో ...
  **'మనిషి మనిషే'** ( మూకాభినయ నాటిక కథ )-

* **కనరు వినరు మూర్ఖులు** ( ఆరోగ్యకరమైన ప్రయోగాత్మక నాటిక ) **10** రూ॥లు
* **నీ కన్నా పశువు నయం** ( పిల్లలు-పశువుల్లా, ఆడి- పాడి-చెప్పే నీతి కథ ) **5** రూ॥లు